Visit us @ http://epaper.suryaa.com

ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం ,14 జూలై 2024, పేజీలు : 02

విలేకరులు కావలెను.

17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.

సంప్రదించండి....
72070 10600
98491 10524
www.suryaakmrnzb@gmail.com

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.... ఒకరి మృతి......



బిక్కనూర్, జూలై 13 సూర్య మేజర్ న్యూస్

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు అయిన ఘటన మండల కేంద్రం శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు జరిపిన వివరాల ప్రకారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన సిద్ధార్థ, కూర్ల భూపాల్ లు స్థానిక ఎం ఎస్ ఎన్ ఫార్మా కంపెనీలో పనిచేస్తూ విధులకు హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన అక్షయ్ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తుండగా మూలమలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న భూపాల్ ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సిద్ధార్థ, అక్షయ్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతునికి భార్య లక్ష్మి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

## ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 13, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ జీపిఎన్ రోడ్ లో శనివారం నిర్వహించిన ఆటో యూనియన్ మీటింగ్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ పాల్గొని, మాట్లాడుతూ., మద్యం తాగి ఎవరు కూడా ఆటో నడపొద్దని, లైసెన్స్ ప్రతి ఒక్కరికి ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా చూసుకోవాలని చైర్పర్సన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పండ్ల రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు గొడుగుల శీను, ఆటో యూనియన్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డు అసిస్టెంట్ ఆత్మహత్య...

- డిప్యూటీ తాసిల్దార్ వేధింపులే కారణం..?
- సూసైడ్ నోట్ రాసి ఉరి వేసుకున్న ఘటన
- గ్రామంలో ఒక్కసారిగా అలుముకున్న విషాద ఛాయలు



రామారెడ్డి, జూలై 13, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో శనివారం రామారెడ్డి గ్రామ శివారు ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. మృతుడు గూడెం గ్రామానికి చెందిన వాస్తవ్యుడిగా నిర్ధారణ చేసిన కుటుంబ సభ్యులు, పోలీసులు, వివరాల్లోకి వెళితే వృత్తిరీత్యా రికార్డ్ అసిస్టెంట్ గా తాడ్వాయి మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న యువకుడు, డిప్యూటీ తహశీల్దార్ వేధింపులు భరించలేక రికార్డు అసిస్టెంట్ ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి జిల్లాలో కలకలం రేపింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి మండలం గూడెం గ్రామానికి చెందిన తెడ్డు ప్రసాద్ (30) గతంలో వీఆర్ఏగా పని చేశారు.అయితే గత సంవత్సరం ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థ రద్దు చేయడంతో పాటు అర్హతలను బట్టి వీఆర్ఏలను వివిధ శాఖల్లో సర్దుబాటు చేశారు. అందులో భాగంగా ప్రసాద్ తాడ్వాయి మండల కార్యాలయంలో రికార్డు అసిస్టెంటుగా 11 నెలలుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే ప్రతిరోజు గూడెం నుంచి తాడ్వాయికి ద్విచక్రవాహనం పై వెళ్లి విధులు ముగించుకుని రాత్రి 8-9 గంటల మధ్య ఇంటికి చేరుకునేవాడు. ఎప్పటిలాగే శుక్రవారం విధులకు వెళ్తున్నానని భార్యకు చెప్పి ద్విచక్రవాహనం పై ఇంటి నుంచి ఉదయం 9:30 గంటలకు బయలు దేరాడు. రాత్రి 9 అయినా ప్రసాద్ ఇంటికి రాకపోయే సరికి భార్యలత ప్రసాద్ కు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. చాలా సార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో బంధువులకు ఫోన్ చేసినా సమాచారం లేక కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అయితే మృతుడు ప్రసాద్ చిన్నాన్న దేవునిపల్లి ఎస్సైకి సమాచారం అందించడంతో లొకేషన్ ఆధారంగా కన్నాపూర్ శివారులో ఉన్నట్టుగా గుర్తించి అక్కడికి వెళ్లి చూడగా చెట్టుకు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. అయితే తాడ్వాయి డిప్యూటీ తహశీల్దార్ వెంకటేష్ వేధింపులు ఎక్కువయ్యాయని అప్పుడప్పుడు తనతో చెప్పేవాడని భార్య లత తెలిపినట్టు సమాచారం. డిప్యూటీ తహశీల్దార్ వేధింపులు భరించలేకనే ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నట్టుగా కుటుంబసభ్యులు అనుమానిస్తున్నారు. మరోవైపు చనిపోయే ముందు డిప్యూటీ తహశీల్దార్ వెంకటేష్ వేధింపులు భరించలేకనే ప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నట్టుగా కుటుంబసభ్యులు అనుమానిస్తున్నారు. మరోవైపు చనిపోయే ముందు డిప్యూటీ తహశీల్దార్ వెంకటేష్ వేధింపుల వల్లనే ఆత్మహత్య చేసుకుంటున్నట్టుగా ప్రసాద్ సూసైడ్ నోట్ రాసినట్టుగా నిర్ధారణ.? ప్రస్తుతం ఆ సూసైడ్ నోట్ పోలీసులు స్వాధీనం చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. సూసైడ్ నోట్ లో ఏం రాసింది అనే వివరాలు పోలీసులు గోప్యంగా ఉంచారు. జిల్లా ఆస్పత్రికి కామారెడ్డి డీఎస్పీ చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

### మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు, 23 రోజుల బాబు.



మృతుడు ప్రసాద్ కు ఇద్దరు కూతుళ్లు కాగా ఇటీవలే కొడుకు జన్మించాడు. రెండు రోజుల క్రితమే కొడుకు బారసాల కూడా జరిగినట్టుగా స్థానికులు తెలిపారు. ఆరేళ్ళ క్రితం పాల్వంచ మండలం ఎల్పుగొండ గ్రామానికి చెందిన లతతో ప్రసాద్ కు వివాహం కాగా వీరికి ఇద్దరు కూతుళ్లు ఐదేళ్ల ఆద్య, మూడేళ్ళ విధాత్రి, ఒక కుమారుడు ఉన్నారు. ప్రసాద్ ఆత్మహత్యతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొడుకు పుట్టిన సంతోషం కూడా ఇంట్లో లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## మండల బీజేవైఎం అధ్యక్షుడిగా బత్తుల ఆనంద్ నియామకం

బిక్కనూర్, జూలై 13, సూర్య మేజర్ న్యూస్



మండల బీజేవైఎం అధ్యక్షుడిగా బత్తుల ఆనంద్ ను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి నియమించారు. మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామానికి చెందిన బత్తుల ఆనంద్ పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన సేవలను గుర్తించి బీజేవైఎం మండల అధ్యక్షునిగా నియమించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మండలా బీజేవైఎం అధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన మండల పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రక్త మోడుతున్న రహదారులు. ఆందోళన కలిగిస్తున్న రోడ్డు ప్రమాదాలు





**బిక్కనూర్, జూలై 13, సూర్య మేజర్ న్యూస్**

మండలంలో రహదారులు రక్త మోడుతున్నాయి. గజపతి రోజులుగా మండలంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదం సంభవిస్తుంది. దీంతో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మండలంలో 44వ జాతీయ రహదారి విస్తరించి ఉండటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో మూడు రోజుల వ్యవధిలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో నలుగురు మృతి చెందగా, పదిమంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ అధికారులు ఎన్ని చర్యలు చేపట్టిన రోడ్డు ప్రమాదాలు మాత్రం ఆగడం లేదు. మితిమీరిన వేగంతో వాహనాలు ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీనికి తోడు మండలంలో డ్రగ్స్, గంజాయి విక్రయాలు యదేచ్ఛగా కొనసాగుతుండడంతో వివిధ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువకులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి మాదకద్రవ్యాలు తీసుకొని వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారు. పోలీస్ శాఖ సిబ్బంది మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిని గుర్తించి, మత్తు పదార్థాలను నియంత్రించాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని స్థానికులు కోరుతున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు ఉన్న రోడ్లు గుంతల మయంగా మారి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అసలే ఇరుకుగా ఉన్న రోడ్లకు తోడు పెద్ద పెద్ద గుంతలు ఏర్పాటు రోడ్డు ప్రమాదాలు సంభవించి మృత్యువాత పడుతున్నారు. ఇకనైనా పోలీస్ శాఖ సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

## ఏకల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం



**బిచ్కుంద, జూలై 13, సూర్య మేజర్ న్యూస్**

బిచ్కుంద మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులే లక్ష్యంగా ఏకల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల తో కూడిన వాహనాన్ని గ్రామ గ్రామన్ని కి అందుబాటులో ఉండే విధంగా ఆయా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. డిగ్రీ విద్యార్హత నుండి మొదలుకొని కిందిస్థాయి అయినటువంటి హై స్కూల్ స్థాయి విద్యార్థిని విద్యార్థులకు సైతం కంప్యూటర్ పై అవగాహన వచ్చే విధంగాను కంప్యూటర్ శిక్షణ ఇస్తూ తద్వారా ఉపాధి పొందే విధంగా 40 రోజులపాటు శిక్షణను ఇచ్చేందుకు ప్రణాళిక బద్దంగా పనిచేస్తున్నట్లు నిర్వాహకులు గణేష్ తెలిపారు.

## అధిక శబ్దము వచ్చే సైలెన్సర్లను తీసివేయాలి

- డీఎస్పీ నాగేశ్వరరావు
- పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 13, సూర్య మేజర్ న్యూస్**



అధిక శబ్దము వచ్చే సైలెన్సర్లు రోడ్ రోలర్ ద్వారా పట్టణ సీఐ ఆధ్వర్యంలో అధిక శబ్దము వచ్చే సైలెన్సర్లు రోడ్ రోలర్ ద్వారా ధ్వంసం కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద డిఎస్పీ నాగేశ్వరరావు, పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అధిక శబ్దం వచ్చే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయించారు, ఈ సందర్భంగా డిఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడారు కామారెడ్డి పోలీసులు విస్తృతంగా తనకిలో భాగంగా అధిక శబ్దం వచ్చే సుమారు 60 సైలెన్సర్లను ధ్వంసం చేయడం జరిగిందని , ఈ సైలెన్సర్లను పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ ద్వారా ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి ప్రజలందరికీ పోలీసుల సూచన ప్రజలకు ఇబ్బంది కలిగించే సైలెన్సులను బిగిస్తే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే వారి పైన కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. వాహనాలు ఏదైతే కంపెనీ నుండి తయారవుతున్నాయో వాటినే ఉంచుకోవాలని, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని ప్రజలందరికీ పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

## ప్రపంచ మానవ హక్కుల

## ఎడపల్లి మండల చైర్మన్ గా ఎం.లింగం నియామకం

**ఎడపల్లి, జులై 13, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ప్రపంచ మానవ హక్కుల నేషనల్ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సౌత్ ఇండియా ప్రపంచ మానవ హక్కుల సంఘం చైర్మన్ డాక్టర్ హనుమా గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎడపల్లి మండల ప్రపంచ మానవ హక్కుల చైర్మన్ గా బ్రాహ్మణపల్లి చెందిన ఎం.లింగంకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ సామాజిక సమస్యల పట్ల ప్రధానమైన భ్రూణ హత్యలు, పర్యావరణ, విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అధికారుల నాయకుల దృష్టికి తీసుకుపోయి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా చైర్మన్ హనుమ గౌడ్ స్టేట్ డైరెక్టర్ నారాయణ, జిల్లా సెక్రెటరీ ప్రసాద్,రాజేందర్, జీవన్, గోపాల్, తదితరలు పాల్గొన్నారు.



## ఇందల్ వాయిలో విషాదం..

## రైలు నుండి జారిపడి ఇద్దరి మృతి

**ఇందల్ వాయి, జూలై 13, సూర్య మెజర్ న్యూస్**

మండల కేంద్రంలో శనివారం విషాదం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని నడుస్తున్న రైల్లో నుంచి పడి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై తావు నాయక్ చెప్పారు. వృత్తుల వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, మృతుల వయసు 30 నుండి 35 ఏళ్ల మధ్య ఉంటుందని,, గ్రామస్తులు రైల్వే పోలీస్ లకు సమాచారం అందించారు ఘటన స్థలానికి రైల్వే ఎస్ఐలు సాయి రెడ్డి, తావునాయక్ సిబ్బందితో చేరుకొని పరిశీలించారు. మృతులకు సంబంధించిన వారు ఎవరైనా ఉంటే స్థానిక రైల్వే పోలీస్ లను సంప్రదించాలని రైల్వే ఎస్సై తెలిపారు.



## వ్యవసాయ పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**పెద్ద కొడపగల్, జూలై 13, సూర్య మెజార్ న్యూస్**

మండలంలోని బేగంపూర్ గ్రామ శివారులో శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారి నదీమ్ ఉద్దీన్ రైతులతో కలసి సొయా పంటలను, శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడ పురుగుల నుండి పంటలను ఎలా కాపాడుకోవాలో పురుగుల నివారణకు పలు క్రిమి సంహారక మందులను ఎలా పిచికారీ చెయ్యాలో వాటి పైన రైతులకు సలహాలు సూచనలు చేశారు. రైతులకు పంటల పై వస్తున్న క్రిమూల నుండి ఎలా రక్షించాలో అవసరం ఉన్నపుడు మండల రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సంప్రదిస్తే తగు సలహాలు సూచనలు ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

